## COP FELICITATED BY RACHAKONDA CP

Traffic constable T. Satish was felicitated by Rachakonda police commissioner D.S. Chauhan on Monday for saving a person's life on May 13 at the LB Nagar flyover. Satish was posted at bus stop when, at about 6 pm, he noticed a worker from Jharkhand was trying to die by suicide. Satish rushed to him and stopped him. Satish diverted his attention, held his dress and pulled him to safety, police said. During counselling, the worker said he was facing financial problems

# వ్యక్తి ప్రాణం కాపాడిన ట్రాఫిక్ కానిస్టేబుల్‌కు రాచకొండ సీపీ అభినందన





**తెలంగాణ షాన్,మే 15 .ఆర్.శ్రీకాంత్ స్టేట్ బ్యూరో:** ఆత్మహత్యయత్నానికి ప్రయత్నించిన వ్యక్తిని ట్రాఫిక్ కానిస్టేబుల్ కాపాడిన సంఘటన మనకు తెలిసిందే. ఒక వ్యక్తి ప్రాణం కాపాడిన ట్రాఫిక్ కానిస్టేబుల్ ను రాచకొండ సీపీ ఈరోజు రాచకొండ సీపీ క్యాంప్ ఆఫీసు లో అభినందించారు. శనివారం (13.05.2023) రోజున విజయవాడ బస్ స్టాప్ లో విధులు నిర్వహిస్తున్న ఎల్ బి నగర్ ట్రాఫిక్ కానిస్టేబుల్ T. సతీష్, PC: 3849 సాయంత్రం ఆరు గంటల సమయంలో బతుకుతెరువు కోసం నగరానికి వచ్చిన భవన నిర్మాణ కార్మికుడు జార?ండ్ రాష్ట్రవాసి మాంగ్ర (35) ఆర్థిక సమస్యల వలన ఎల్బీనగర్ ఫ్లైఓవర్ పైనుంచి దూకి ఆత్మహత్యకు ప్రయత్నించగా అక్కడ ఉన్న ఓ ప్రైవేటు ఉద్యోగి జాన్సన్ మరియు ట్రాఫిక్ కానిస్టేబుల్ సతీష్ అతనిని మాటల్లో పెట్టి అతనికి తువ్వాలను గట్టిగా పట్టుకుని తమవైపు లాగి కాపాడారు. అనంతరం అతన్ని పోలీసులకు అప్పగించారు. వ్యక్తి ప్రాణం కాపాడిన కానిస్టేబుల్ ను రాచకొండ కమిషనర్ సీపీ డి ఎస్ చౌహాన్ ఐపీఎస్ తన కార్యాలయంలో అభినందించారు.

# ట్రాఫిక్ కానిస్టేబుల్‌ను ప్రత్యేకంగా అభినందించిన రాచకొండ సీపీ



**నవతెలంగాణ-సిటీబ్యూరో**

ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించిన వ్యక్తి ప్రాణాలు కాపాడిన ట్రాఫిక్ కానిస్టేబుల్‌ను రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్ ప్రత్యేకంగా అభినందించారు. శనివారం సాయంత్రం ఆరుగంటల సమయంలో ఓవ్యక్తి ఎల్బీనగర్ ఫ్లైఓవర్‌పై నుంచి దూకి ఆత్మహత్యకు ప్రయత్నించిన విషయం తెలిసిందే. జార్ఖండ్‌కు చెందిన మాంగ్ర అనే వ్యక్తి ఉపాధికోం హైదరాబాద్‌కు వచ్చాడు. భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేస్తున్నాడు. ఆర్థిక ఇబ్బందులు తలెత్తడంతో ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకున్నాడు. ఈ క్రమంలో ఎల్బీనగర్‌కు చేరుకున్న మాంగ్ర ఫ్లైఓవర్‌పైకి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించాడు. ఇది గమనించిన ఎల్.బి నగర్ ట్రాఫిక్ కానిస్టేబుల్ సతీష్ అక్కడే ఉన్న ఓ ప్రయివేటు ఉద్యోగి జాన్సన్‌తో కలిసి మాంగ్రను మాటల్లో పెట్టారు. తిన్నగా మాంగ్ర వద్దకు చేరుకున్న కానిస్టేబుల్ టవాల్‌ను గట్టిగా పట్టుకుని తమవైపు లాగి కాపాడారు. అనంతరం అతన్ని పోలీసులకు అప్పగించారు. వ్యక్తి ప్రాణాలు కాపాడిన కానిస్టేబుల్‌ను రాచకొండ సీపీ డి.ఎస్ చౌహాన్ నేరేడ్ మెట్‌లోని సీపీ కార్యాలయంలో ప్రత్యేకంగా అభినం దించారు.

# ట్రాఫిక్ కానిస్టేబుల్‌కు సిపి అభినందన



**మన తెలంగాణ/ ఎల్బీనగర్ :** ఆత్మహత్య చేయడానికి యత్నించిన వ్యక్తిని కాపాడిన ట్రాఫిక్ కానిస్టేబుల్‌ను రాచకొండ సిపి డి.ఎస్ చౌహాన్ అభినందించారు. జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన మాంగ్ర (35) ఆర్థిక సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. దీంతో శనివారం మాంగ్ర ఎల్బీనగర్ ఫ్లైఓవర్ నుంచి దూకి ఆత్మహత్యకు ప్రయత్నిస్తుండగా అక్కడే విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ కానిస్టేబుల్ టి.సతీష్ పిసి నెంబర్ 3849, జాన్సన్ అనే ప్రైవేట్ ఉద్యోగి సహాయంతో మాంగ్రను మాటల్లో పెట్టి కాపాడాడు. అనంతరం ఎల్బీనగర్ పోలీసులకు అప్పగించారు. ఈ సందర్భంగా సీపీ డిఎస్ చౌహాన్ కానిస్టేబుల్‌ను అభినందించారు. వీధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసిన ఉద్యోగులకు ఎప్పుడు ప్రోత్సాహం ఉంటుందన్నారు. చిన్న చిన్న కారణాలతో ఆత్మహత్యకు పాల్పడవద్దని జీవితంలో సవాళ్లను ఎదుర్కొని నిలదొక్కాలని ఆయన సూచించారు.



# సూసైడ్‌కు యత్నించిన వ్యక్తిని కాపాడిన కానిస్టేబుల్

## అభినందించిన రాచకొండ సీపీ

**మల్కాజిగిరి, వెలుగు**: సూసైడ్‌కు యత్నించిన వ్యక్తిని కాపాడిన ట్రాఫిక్ కానిస్టేబుల్‌ను రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్ అభినందించారు. ఈ నెల 13న సాయంత్రం ఎల్‌బీ నగర్‌లోని విజయవాడ బస్టాప్‌లో ట్రాఫిక్ కానిస్టేబుల్ టీ. సతీశ్ విధులు నిర్వహిస్తున్నాడు. అదే టైమ్‌లో ఓ వ్యక్తి అక్కడి ఫ్లై ఓవర్ నుంచి దూకేందుకు యత్నిస్తుండగా.. సతీశ్ గమనించాడు. వెంటనే ఫ్లై ఓవర్ పైకి వెళ్లాడు. కిందకి దూకేందుకు యత్నిస్తున్న వ్యక్తిని మెల్లగా మాటల్లో పెట్టి అతడి మెడకు ఉన్న తువ్వాలను పట్టుకుని తన వైపు లాగి కాపాడాడు. అనంతరం అతడిని ఎల్‌బీనగర్ పోలీసులకు అప్పగించాడు. సూసైడ్‌కు యత్నించిన వ్యక్తిని జార్ఖండ్‌కు చెందిన మాంగ్రా(35)గా పోలీసులు గుర్తించారు. ఆర్థిక సమస్యలతో ఆత్మహత్యకు యత్నించినట్లు మాంగ్రా తెలిపాడు. అతడిని కాపాడిన కానిస్టేబుల్ సతీశ్‌ను సీపీ అభినందించారు.

# सीपी ने ट्रैफिक कांस्टेबल की सराहना की



हैदराबाद, 15 मई (स्वतंत्र वार्ता)। राचकोंडा सीपी कैंप कार्यालय में आज एक व्यक्ति की जान बचाने वाले ट्रैफिक कांस्टेबल को राचकोंडा सीपी डीएस चौहान ने सम्मानित किया। बीते 13 मई को एलबी नगर ट्रैफिक कांस्टेबल टी. सतीश विजयवाड़ा बस स्टॉप पर ड्यूटी पर था। झारखंड निवासी निर्माण मजदूर मंगरा (35) शहर में काम करने के लिए आया था। शाम छह बजे आर्थिक तंगी के कारण एलबी नगर फ्लाईओवर के ऊपर से कूदकर आत्महत्या करने की कोशिश कर रहा था। वहां मौजूद निजी कर्मचारी जॉनसन और ट्रैफिक कांस्टेबल सतीश ने उससे बात करने की कोशिश की और एक तौलिए की मदद से उसे आत्महत्या करने से रोक लिया। बाद में उसे पुलिस को सौंप दिया गया। राचकोंडा आयुक्त सीपी डीएस चौहान ने एक व्यक्ति की जान बचाने वाले सिपाही की सराहना की।